క్లుప్తంగా

110 మందికి కంటి పరీక్షలు

ఉండ్రాజవరం: తణుకు చిట్టూరి ఇంద్రయ్య స్మారక ప్రభుత్వ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో కె.సావరంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పరమహంస యోగానంద నేత్ర వైద్యశాల (వేమగిరి) సిబ్బంది 110 మందికి పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. అవసరమైన వారికి ఆపరేషన్లకు రిఫర్ చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఐ.వి.నారాయణ మాట్లాడుతూ కె.సావరంలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు ఈనెల 9వ తేదీ నుంచి 15వ తేదీ వరకూ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. సర్పంచ్ నార్ని రామకృష్ణ, కోస్టల్ ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరక్టర్ చిలుకూరి రామకృష్ణ, అధ్యాపకులు ఆర్.భూపాల్, ఎస్.విష్ణువర్ధన్, నేత్ర వైద్యశాల ప్రోగ్రాం మేనేజర్ ఎన్.చంటిబాబు, మైత్రి లయన్స్ క్లబ్ ప్రసిడెంట్ ఎన్.గోపాలకృష్ణ, సెక్రటరీ జె.సతీష్ పాల్గొన్నారు.

రైతులకు అండగా సీఎం జగన్



ఊనగట్లలో రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

చాగల్లు: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు అండగా ఉన్నారని కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే తలారి వెంకటరావు అన్నారు. సోమవారం ఊనగట్ల గ్రామంలో సుమారు రూ.22 లక్షల వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఎంపీపీ మట్టా వీరాస్వామి, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు చెల్లింకుల దుర్గామల్లేశ్వరరావు, సర్పంచ్ మట్టా వెంకటరావు, ఎంపీటీసీ ఆత్కూరి గోపిచంద్, పిల్లి నాగరాజు, కంకటాల శ్రీను, వీరవల్లి శివ, కొండేపాటి హరినాథ్, కోటి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఊనగట్ల గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్‌ను ఎమ్మెల్యే తలారి వెంకట్రావు సోమవారం పరిశీలించారు. మధ్యాహ్నం భోజనం పథకంలో విద్యార్థులకు అందిస్తున్న వంటకాలను పరిశీలించి, పిల్లలతో పాటు కూర్చొని భోజనం చేశారు. అనంతరం పాఠశాలలో నూతనంగా నిర్మించిన అదనపు తరగతుల గదుల భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఎంపీటీసీ గోపిచంద్, చిక్కం నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

కొవ్వూరు: రాజమహేంద్రవరానికి చెందిన బత్తుల రామారావు అనే వ్యక్తి కనిపించడం లేదని అతని సోదరుడు వెంకటరమణ మూర్తి ఇచ్చిన ఫిర్యాదుపై సోమవారం పట్టణ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. రామారావు మోటారుసైకిల్, చెప్పులు రోడ్డు కం రైలు వంతెనపై విడిచిపెట్టి ఉన్నట్లు గోదావరి నదిలో దూకి ఉండవచ్చునని భావిస్తున్నారు. ఈనెల 10వ తేదీన ఇంటి నుంచి బయటికి వచ్చి కనిపించలేదని, ఆయన కోసం వెతుకుతుండగా మోటారుసైకిల్ బ్రిడ్జిపై కనిపించనట్టు రామారావు సోదరుడు వెంకటరమణమూర్తి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈమేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ సీహెచ్ బాబురావు తెలిపారు.

యర్నగూడెం-పోతవరం రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

దేవరపల్లి: యర్నగూడెం నుంచి పోతవరం రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి తానేటి వనిత సోమవారం శంకుస్థాపన చేశారు. సుమారు రెండు కిలో మీటర్ల రోడ్డు నిర్మాణానికి జిల్లా పరిషత్ రూ.50 లక్షలు, పంచాయతీరాజ్ నిధులు రూ. ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకంలో రూ.1.49 కోట్లు మంజూరైనట్టు ఆమె తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నదిలో వ్యక్తి మృతదేహం లభ్యం

కొవ్వూరు: నిడదవోలు పట్టణంలో సుబ్బరాజుపేటకి చెందిన నాగిరెడ్డి సత్యనారాయణ(57) అనే వ్యక్తి మృతదేహాన్ని సోమవారం ఔరంగబాద్ శివారున గోదావరి నది ఒడ్డున లభ్యమైనట్లు పట్టణ పోలీసులు తెలిపారు. సత్యనారాయణ శివరాత్రి ముందురోజు గోదావరి స్నానం నిమిత్తం కొవ్వూరు వచ్చినట్టు అప్పటి నుంచి కనిపించడం లేదని మృతుడి కుమారుడు కోటేశ్వరరావు తెలిపారు. చుట్టు పక్కల వెతుకుతుండగా గోదావరి నదిలో మృతదేహం లభ్యమైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారని హెడ్ కానిస్టేబుల్ జె.శ్రీనివాసరావు తెలిపారు. స్నానానికి దిగి మునిగి గల్లంతై ఉండవచ్చునని భావిస్తున్నట్టు ఫిర్యాదులో పేర్కొన్నారని హెచ్‌సీ తెలిపారు. మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు.

చాగల్లులో సీఐఎస్ఎఫ్ కవాతు



చాగల్లులో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

చాగల్లు: సార్వత్రిక ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో శాంతియుత వాతావరణం ఏర్పాటు కోసం చాగల్లు మండలంలో సెంట్రల్ ఇండస్ట్రీయల్ సెక్యూరిటీ ఫోర్స్(సీఐఎస్ఎఫ్) సిబ్బంది కవాతు నిర్వహిస్తున్నట్టు కొవ్వూ రు రూరల్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని చాగల్లు, చిక్కాల, కలవలపల్లి, బ్రాహ్మణగూడెం గ్రామాల్లో సోమవారం కవాతు నిర్వహించారు. ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సీఐ అన్నారు. ఎస్ఐ నాగరాజు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల జీవనోపాధికి 'చేయూత'

- హోం మంత్రి తానేటి వనిత
- మహిళలకు చేయూత చెక్కుల పంపిణీ



నల్లజర్లలో మహిళలకు చేయూత నమూనా చెక్కును అందజేస్తున్న మంత్రి తానేటి వనిత, ఎంపీ అభ్యర్థి శ్రీనివాస్



నల్లజర్ల సభకు హాజరైన మహిళలు



వేగేశ్వరపురంలో ఆసరా నమూనా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, ఎంపీ అభ్యర్థి శ్రీనివాస్



సమిశ్రగూడెంలో చేయూత నమూనా చెక్కును అందజేస్తున్న ప్రజాప్రతినిధులు



చాగల్లులో నమూన చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, ఎంపీ అభ్యర్థి శ్రీనివాస్



పెరవలిలో చెక్కును మహిళలకు అందిస్తున్న ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్

నల్లజర్ల: మహిళల జీవనోపాధికి ప్రభుత్వ చేయూతనందిస్తోందని హోంమంత్రి తానేటి వనిత అన్నారు. నల్లజర్లలో చేయూత పథకం నాలుగో విడత నిధులు విడుదల సందర్భంగా సోమవారం ఉదయం నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి వనిత ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మండలంలో 4,556 మందికి రూ.8.56కోట్ల నిధులు లబ్ధిదారుల ఖాతాలలో జమ చేశారన్నారు. మహిళలందరికీ చేయూత అందించి, వ్యాపారంలో భాగస్వాములను చేశారన్నారు. వినూత్నంగా వ్యాపారాలు చేసి మహిళలంతా మహిళా సాధికారిత సాధించే దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో జగనన్న ముఖ్యమంత్రిగా ఉంటే మన కుటుంబాలకు మేలు జరుగుతుందని. విషయం మీఅందరు గ్రహించాలని కోరారు. ఎన్నికలలో మీ ఆడబిడ్డనైన నన్ను, ఎంపీ అభ్యర్థిగా గూడూరి శ్రీనివాస్‌కు మీ ఆశీస్సులు అందించి, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం విజయనిర్మల కుమారి, ఎంపీపీ బంక జయలక్ష్మి, జెడ్పీటీసీ ముప్పిడిలక్ష్మి, వైస్ ఎంపీపీలు ఆరుగొల్లు మణి, అచ్యుత శివాజీ, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు ఆచంట అనసూయ, ఎంపీటీసీలు వామిశెట్టి పావనీకుమారి, మేణ్ని వెంకటలక్ష్మి, మార్త, పాపా నాగేశ్వరావు, చిడిపి చింతయ్య, బంక అప్పారావు, వెల్లంకి వెంకట సుబ్రహ్మణ్యం, మద్దిపాటి ప్రసాద్, కారుమంచి రమేష్, గగ్గర శ్రీనివాస్, ద్వారకా తిరుమల ట్రస్టుబోర్డు మెంబరు తొమ్మండ్రు రమేష్ సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

నిడదవోలు రూరల్: మహిళా సాధికారితే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ తిరుమళ్ల భాగ్యలక్ష్మి అన్నారు. నిడదవోలు మండలంలోని తాడిమళ్ల, కాటకోటేశ్వరం, సమిశ్రగూడెం, తిమ్మరాజుపాలెం గ్రామ సచివాలయాల పరిధిలోని వైఎస్సార్ చేయూత పథకంపై అవగాహన కార్యక్రమాలను సోమవారం నిర్వహించారు. లబ్ధిదారులకు వైఎస్సార్ చేయూత నమూనా చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు అయినీడి పల్లారావు, సర్పంచులు బయ్యే రాధారాణి, దేశబత్తుల జ్యోత్స్నప్రియాంక, ముప్పిడి చంద్రశేఖర్, సొసైటీ అధ్యక్షులు గజ్జరపు శ్రీరమేష్, రామారావు, కృష్ణమూర్తి, నాయకులు, డ్వాక్రా, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా పక్షపాతి సీఎం జగన్

తాళ్లపూడి: మహిళా పక్షపాతిగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, అన్నింటా మహిళలకు పెద్ద పీట వేశారని కొవ్వూరు నియోజక వర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే తలారి వెంకటరావు అన్నారు. వేగేశ్వరపురంలోని డీవీవీ దానయ్య ఎస్టేట్‌లో సోమవారం మండలంలోని డ్వాక్రా గ్రూపుల్లోని మహిళలకు నాలుగో విడత వైఎస్సార్ చేయూత చెక్కులను ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, రాజమండ్రి పార్లమెంటరీ ఇన్‌చార్జి గూడురు శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేశారు. మండలంలోని 2566 మంది లబ్ధిదారులకు నాలుగు విడతలుగా రూ.18.5 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ జొన్నకూట పోశిరాజు, జెడ్పీ వైస్ చైర్ పర్సన్ పోశిన శ్రీలేఖ, మండ కన్వినర్ కాకర్ల వెంకటేశ్వరరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ కాలిశెట్టి నాగేశ్వరరావు, ఏపీఎం రోజ్ మాణిక్యం, ఎంపీడీవో వెంకట రమణ, సర్పంచులు కొమ్మిరెడ్డి పరశురామారావు, నామా శ్రీనివాస్, తిగిరిపల్లి వెంకటరావు, గండి రాంబాబు, ఎంపీటీసీ అందుగుల పాప, నాయకులు గూడా విజయరాజు, మెణ్ణి చిన్ని, నక్కా చిట్టిబాబు, యాళ్ల బాబురావు, పిట్టా శ్రీను, మారిశెట్టి వెంకన్నబాబు మండల అధికారులు పాల్గొన్నారు.

అక్క చెల్లెమ్మలకు చేయూత

చాగల్లు: మహిళల సాధికారతే లక్ష్యంగా రాష్ట్రంలోని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పలు పథకాలు అమలు చేస్తున్నారని కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. సోమవారం చాగల్లు గంధ్రోతు కృష్ణారావు కల్చరల్ ఆడిటోరియంలో నాలుగో విడత వైఎస్సార్ చేయూత చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో మొత్తం 10 వేల మంది లబ్ధిదారులకు రూ.82 కోట్లు నగదు జమ చేశారన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. వైఎస్సార్ సీపీ రాజమహేంద్రవరం పార్లమెంటరీ సమన్వయకర్త డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ఏడాది 2023–24 సంవత్సరానికి గాను జిల్లా వ్యాప్తంగా 85,311 మంది లబ్ధిదారులకి రూ.159.96 కోట్లు నగదను అందచేశారన్నారు. గత మూడు విడతలలో అందుకున్న లబ్ధిదారులు వారి వ్యాపారాలలో పురోగతి సాధించారన్నారు. రాబోయే ఎన్నికల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని తమ ఓటుతో గెలిపించి రాష్ట్రాన్ని మరింత సంక్షేమ పథంలో నడిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మట్టా వీరాస్వామి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి ఆత్కూరి దొరయ్య, వైఎస్సార్ సీపీ మండల గౌరవ అధ్యక్షుడు, అధ్యక్షుడు జుట్టా కొండలరావు, చెల్లింకుల దుర్గామల్లేషరావు, ఏఎంసీ డైరెక్టర్ అయినం నాగరాజు, సర్పంచ్ ఉన్నమట్ల మనశ్శాంతి, సొసైటీ అధ్యక్షుడు సుంకర రాయుడు, గూడపాటి శివ, కార్పొరేషన్ డైరెక్టర్లు పొన్నాడ సింహాద్రి, సంసాని రమేష్, లకంసాని సూర్యప్రకాశరావు, గెడా శ్యాం, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మహిళల జీవితాల్లో వెలుగులు

పెరవలి: మహిళలు జీవితాల్లో వెలుగులు నింపేందుకే చేయూత పథకం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేశారని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్ తెలిపారు. పెరవలిలో చేయూత చెక్కును సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సభలో మహిళలకు ఆయన సోమవారం అందించారు. మండలంలో 2927 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.18,500 చొప్పన రూ.5,48,81,250 నాలుగవిడతగా మంజూరు అయ్యాయని తెలిపారు. గత నాలుగు విడతల్లో 2927 మందికి రూ.21.10 కోట్లు అందించామని, దీనితో వారు ఆర్థిక ప్రగతి సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె.హిమమహేశ్వరి, సర్పంచ్ గంగోలు సీతమ్మ, రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డైరక్టర్ దొడ్డిగర్ల స్వాతి, ఎంపీటీసీ సభ్యురాలు రాపాక ప్రమీల, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఆగర్తి స్వరూపారాణి, గ్రామ వైఎస్సార్ సీపీ అధ్యక్షులు పంపన అంజి, డీపీఎం రాజాబాబు, ఏపీఎం నాగరాజు, సీసీలు, వీఓఏలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఆమోదం



కొవ్వూరు పురపాలక సంఘ సమావేశంలో మాట్లాడుతున్న చైర్ పర్సన్ బావన రత్నకుమారి



సమావేశానికి హాజరైన సభ్యులు

కొవ్వూరు: స్థానిక పురపాలక సంఘంలో సోమవారం మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం నిర్వహించారు. చైర్ పర్సన్ బావన రత్నకుమారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు అభివృద్ధి పనులను ఆమోదించారు.

- వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ప్రారంభమయ్యే ఆశీల వసూలుని ఇలపన అనంతలక్ష్మికి ఖరారు చేశారు. పట్టణంలో వివిధ వార్డుల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలకు ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేయాలని కౌన్సిల్ తీర్మానించింది. ఇందు కోసం రూ.4లక్షలతో పిలిచిన టెండర్లను ఖరారు చేశారు. 18వ వార్డులో మదర్ థెరిస్సా హోమ్ వీధిలో సిమెంటు రోడ్డు నిర్మాణానికి రూ.40 లక్షలతో పిలిచిన టెండర్లను ఆమోదించారు. 9వ వార్డు సబ్ పోస్టాఫీసు సమీపంలో కల్వర్టు నిర్మాణానికి రూ.2.30 లక్షలతో పిలిచిన టెండర్లను ఖరారు చేశారు. గడప గడపకి మన ప్రభుత్వం కార్యాక్రమం ద్వారా 11వ వార్డులో సిమెంటు డ్రైన్ నిర్మాణం, 21వ వార్డు అచ్చాయమ్మ కాలనీలో వినాయకుడి గుడి వద్ద సిమెంటు రోడ్డు నిర్మాణానికి సమావేశం ఆమోదం తెలిపింది. ఇదే నిధులతో 17వ వార్డులో ఆర్టీసీ డిపో వైపు తారు రోడ్డు నిర్మాణం చేయాలని నిర్ణయించారు. 2024–25 బడ్జెట్‌లో చూపిన ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి 38 పనులకు నిధులు కేటాయింపునకు కౌన్సిల్ అంగీకరించింది. ప్రజారోగ్య విభాగంలో 19 అంశాలకు సంబంధించిరూ.4,63,50,000 నిధులు వెచ్చించేందుకు, పరిపాలనా విభాగానికి చెందిన ఏడు అంశాలకు నిధులు వెచ్చించేందుకు కౌనిల్స్ ఆమోద ముద్ర వేసింది.
- పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి బడ్జెట్‌లో చూపిన ఐదు అంశాలకు నిధులు కేటాయించారు. 22వ వార్డు పోతురాజు దిబ్బ ప్రాంతంలో డ్రయిన్ నిర్మాణానికి రూ.4.50లక్షలు నిధులు కేటాయిస్తూ పరిపాలన ఆమోదం తెలిపారు. 18వ వార్డులో మునిసిపల్ కాంప్లెక్స్ సమీపంలో డ్రైన్ సదుపాయం ఏర్పాటుకి రూ.4లక్షలు, గోష్పాదక్షేత్రంలో ఇటీవల నిర్వహించిన మహాశివరాత్రి ఏర్పాట్లు వెచ్చించిన సొమ్ములు చెల్లించేందుకు అంగీకరించారు.
- 10వ వార్డు నూకలమ్మ గుడి రోడ్డులో కల్వర్టు నిర్మాణానికి రూ.90వేలు కేటాయించారు.పురపాలక సంఘం పరిధిలో ఉన్న వివిధ ఫలవృక్షాల ఫలసాయం పొందేందుకు నిర్వహించిన వేలాన్ని బొంత వెంకట్రావుకి ఖరారు చేస్తూ కౌన్సిల్ తీర్మానించింది.
- ఔరంగబాద్‌లో మంత్రి తానేటి వనిత సూచన మేరకు చేపట్టాల్సిన అవసర పనులకు రూ.3.50లక్షలు కేటాయించి ఆ పనులు నామినేషన్ పద్ధతిలో చేపట్టేందుకు కౌన్సిల్‌లో తీర్మానించారు.
- గోష్పాదక్షేత్రంలో ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకోవాలని, అక్రమ నిర్మాణాలను తక్షణ నిలిపివేసి, తొలగించాలని కౌన్సిల్‌లో సభ్యులు డిమాండ్ చేశారు. గోదావరి మాత విగ్రహం వద్ద గోదావరి గట్టుని ఆక్రమించి చర్చి నిర్వాహకులు చేపట్టిన నిర్మాణాలను నిలిపివేయాలని, గోష్పాద క్షేత్రంలో అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని కోరుతూ గోవు, గౌతమ, గోదావరి పరిరక్షణ సమితి సభ్యుడు వైకే శ్రీనివాస్ చైర్ పర్సన్‌కి రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.
- ఆక్రమణలపై సత్వరం చర్యలు తీసుకుంటామని టీపీవో శ్రీధర్ ప్రకటించారు. టోల్‌గేట్ జంక్షన్ వద్ద ఏటిగట్టుపై నిర్మించిన ఆక్రమణ షెడ్‌లను తొలగించాలని కౌన్సిలర్ రామారావు కోరారు.

15న వినియోగదారుల హక్కులపై అవగాహన సదస్సు

దేవరపల్లి: ఈ నెల 15వ తేదీన ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా దేవరపల్లిలోని శ్రీచైతన్య స్కూలు సమీపంలో ఆత్రా సంస్థ ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కులపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్టు జాతీయ ఎగ్జిక్యూటీవ్ సభ్యులు డాక్టర్ లాజర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు సుమారు 300 మంది వినియోగారులు హాజరవుతున్నట్టు ఆయన చెప్పారు. ముఖ్యఅతిథిగా మంత్రి తానేటి వనిత పాల్గొంటారని ఆయన చెప్పారు. సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమంతోపాటు వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడానికి పోలీస్, న్యాయశాఖ నుంచి అనుభవజ్ఞులు వస్తున్నట్టు ఆయన చెప్పారు. వివిధ రంగాల్లో ప్రతిభ చూపుతున్న మహిళలను వేదికపై సన్మానించి, జ్ఞాపికలను అందజేస్తారని ఆయన చెప్పారు.

నేడు వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం

కొవ్వూరు: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొవ్వూరులో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నిర్వహించే వేడుకలకు నియోజకవర్గంలోని పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని మండల పార్టీ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ కోరారు.

పేదలందరికీ ఇళ్ల స్థలాలు



లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పట్టాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

నిడదవోలు: నవరత్నాల్లో పేదలందరికీ ఇళ్ల పథకం కింద పట్టణంలో ఖరీదైన భూములను కొనుగోలు చేసి అక్కాచెల్లెమ్మలకు ఇళ్ల పట్టాలను అందజేసి సొంతింటి కలను సాకారం చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే దక్కుతుందని ఎమ్మెల్యే జి. శ్రీనివాస్‌నాయుడు అన్నారు. పట్టణంలోని లయన్స్ ఆడిటోరియంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ అధ్యక్షతన సోమవారం ఆయన పట్టణ పరిధిలో లబ్ధిదారులకు 2801 రిజిస్ట్రేషన్ ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ముందుగా దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం కార్యక్రమంలో మాట్లాడారు. పేదల సంక్షేమాన్ని కోరుకుంటున్న సీఎం జగనన్నను వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి సుమలత, మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారి టి. సుజాత, మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగుల వీరవేణి, యలగాడ బాలరాజు, పార్టీ పట్టణ అధ్యక్షుడు కృపానందం, పణీంద్ర, వజీరుద్దీన్, రంగారావు, ఛాన్‌బాషా, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిక



మంత్రి సమక్షంలో వైఎస్సార్ సీపీలోకి చేరిన అమీదాభీ

నల్లజర్ల: రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత సమక్షంలో బీజేపీ జిల్లా జాయింట్ సెక్రటరీ షేక్ అమీదాభీ వైఎస్సార్ సీపీలో చేరారు. ఆమె పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. బీజేపీ, టీడీపీ, జనసేన పొత్తును అమిదాభీ వ్యతిరేకించారు. సీఎం జగనన్న చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షించి తాను వైఎస్సార్ సీపీలో చేరినట్టు అమీదాభీ చెప్పారు. ఈ కార్యక్రమంలో నల్లజర్ల మండల వైస్ ఎంపీపీ అచ్యుత శివాజీరావు, మద్దూరినాగేశ్వరావు, అచ్యుత వెంకటస్వామి (పెదకాపు)భద్రం, షేక్ శివాజీరావు పాల్గొన్నారు.

అదనపు ఆరు పడకల వార్డు భవనం ప్రారంభం

నల్లజర్ల: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య, ఆరోగ్యశాఖ, మండల పరిషత్ నిధులు రూ.12.80లక్షలతో నిర్మించిన అదనపు ఆరు పడకల వార్డు భవనాన్ని సోమవారం ఉదయం హోం మంత్రి తానేటి వనిత ప్రారంభించారు. ఎంపీపీ బంకజయలక్ష్మి, జెడ్పీటీసీ ముప్పిడి లక్ష్మి వెంకటరత్నం, సర్పంచ్ పల్లిజ్యోతి, డాక్టరు తెల్లం గంగాధరరావు, డాక్టరు సిరాజుద్దీన్, సీహెచ్ఓ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఇదే ప్రాంగణంలో ఉన్న మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు మంత్రి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల వ్యవసాయ సలహామండలి కార్యవర్గం పదవీ కాలం ముగియడంతో ఇప్పటి వరకు చైర్మన్‌గా వ్యవహరించిన తాడిగడప శ్రీనివాస్‌ను, సభ్యులను మంత్రి శాలువాతో సత్కరించారు. మండల వ్యవసాయాధికారి కమల్‌రాజ్, సిబ్బంది పాల్గొన్నారు. చేయూత సభ అనంతరం అదే ప్రాంగణంలో మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్‌ను మంత్రి పరిశీలించారు.

చరిత్రలో చెప్పుకునేలా ప్రగతి

- పట్టణంలో రూ.374 కోట్లతో అభివృద్ధి పనులు
- గణపతి జంక్షన్ అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



గణపతి జంక్షన్‌లో విద్యుత్ లైటింగ్ వాటర్ ఫౌంటైన్‌లను స్విచ్ ఆన్ చేసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నిడదవోలు: ఐదేళ్ల వైఎస్సార్ సీపీ పాలనలో నిడదవోలు పట్టణాన్ని చరిత్రలో చెప్పుకొనేలా తీర్చిదిద్దామని, రాష్ట్రంలోనే మోడల్ పట్టణంగా అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. పట్టణంలోని గణపతి సెంటర్లో సోమవారం రాత్రి గణపతి జంక్షన్ అభివృద్ధి పనులను ప్రారంభిస్తూ నిడదవోలు ప్రజలకు అంకితం ఇచ్చారు. పట్టణంలో పాటిమీద సెంటర్ నుంచి గణపతి సెంటర్ వరకు మున్సిపల్ సాధారణ నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 6.30 కోట్ల వ్యయంతో నిర్మించిన సీసీరోడ్లు, సీసీ డ్రైన్లు, సెంట్రల్ డివైడర్లు, వీధి దీపాలు, ఫుట్‌పాత్ సుందరీకరణ, గణపతి జంక్షన్‌లో రుడా నిధులు రూ.67 లక్షలతో నిర్మించిన జంక్షన్ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు, సుమలత దంపతులు, రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావులను మున్సిపల్ చైర్మన్ ఆదినారాయణ ఘనంగా సత్కరించారు. గణపతి జంక్షన్, పార్కు ప్రారంభోత్సవానికి పట్టణ నలుమూల నుంచి భారీ సంఖ్యలో జనాలు తరలివచ్చారు. వాటర్ ఫౌంటైన్, విద్యుత్తు లైట్లు వెలుగులు చూసి వారు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రుడా వీసీ బాలస్వామి, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగుల వెంకటలక్ష్మి, యలగాడ బాలరాజు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

లాభాల బాటలో చిన్నాయగూడెం సొసైటీ

దేవరపల్లి: చిన్నాయగూడెం ది రఘునాయక లార్జ్‌స్కేల్ కో ఆపరేటీవ్ సొసైటీ(ఎల్ఎస్‌సీఎస్) లాభాల బాటలో పయనిస్తోందని సొసైటీ అధ్యక్షుడు గడా జగదీష్ తెలిపారు. సొసైటీ మహాజన సభ సోమవారం సొసైటీ ఆవరణలో జగదీష్ అధ్యక్షతన జరిగింది. సీఈఓ నారాయణరావు వార్షిక నివేదిక, 2024–25 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా సభ్యులు ఆమోదించారు. 2023–24 సంవత్సరంలో సొసైటీకి వచ్చిన ఆదాయం, ఖర్చులను సభ్యులకు వివరించారు. వార్షిక సంవత్సరంలో సొసైటీకి రూ.79,97,12,272 ఆదాయం రాగా, ఖర్చులు రూ.79,92,22,312 అయినట్టు ఆయన తెలిపారు. ముగింపు నిల్వ రూ.15,63,612 ఉన్నట్టు ఆయన వివరించారు.